

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 03 జూలై 2024




# వైసీపీ పాలనలో గ్రామాల నుంచి నిధులు మళ్లింపు తప్పితే ఇచ్చింది లేదు



★ నిధులు, పథకాలు, రావాల్సిన వాటాలపై హై లెవెల్ కమిటీలో చర్చిస్తాం
★ ఆర్థిక బలంతోనే పంచాయతీల్లో అభివృద్ధి
★ ఆడ బిడ్డల అదృశ్యం మీద ప్రత్యేక సెల్ ఏర్పాటుపై దృష్టి
★ గత ప్రభుత్వం ఆడబిడ్డలు అదృశ్యంపై అసలు పట్టించుకోలేదు
★ జల్ జీవన్ మిషన్ నిధులతో రాష్ట్రమంతటా తాగు నీరు అందిస్తాం
★ కాలుష్యరహిత పరిశ్రమలకు తగిన ప్రోత్సాహం
★ కాకినాడ జిల్లా అధికారులతో కలెక్టరేట్ లో సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'గత ప్రభుత్వ పాలనలో పంచాయతీలన్నీ నిధుల లేమితో అల్లాడాయి. పంచాయతీలకు రావాల్సిన నిధులు వాటికి సక్రమంగా రాకపోవడం ఒక ఎత్తయితే, ధర్మంగా పంచాయతీలకు చెందాల్సిన వాటాలను సైతం ఇవ్వలేదు. గ్రామాల నుంచి నిధులు మళ్ళించారు తప్ప పైసా ఇచ్చింది లేదు. మరోపక్క పంచాయతీలకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధుల్ని కూడా దారి మళ్లించారు. ఫలితంగా పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చింద'ని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలకు వివిధ శాఖల నుంచి రావాల్సిన వాటాలను కూడా గత అయిదేళ్లుగా ఇవ్వలేదని చెప్పారు. ఇసుక సీనరేజీ, గనుల సీనరేజీ, రిజిస్ట్రేషన్ వాటాలు, లేబర్ పన్నుల వాటా అలాగే ఇతర శాఖల నుంచి కూడా పంచాయతీలకు చట్టపరంగా రావాల్సిన ఏ నిధులు గత పాలనలో అందలేదన్నారు. పంచాయతీ రాజ్ సమీక్షలు చేస్తున్నప్పుడు అధికారులు చెబుతున్న మాటలు వింటే పాలనపై గత ప్రభుత్వ నిర్లక్ష్యం చూసి వేదన కలుగుతుందన్నారు. దీనిపై క్యాబినెట్ హై లెవెల్ కమిటీ ఏర్పాటు చేసి, పంచాయతీలకు రావల్సిన నిధులపై దృష్టి పెడతామన్నారు. కాకినాడ కలెక్టరేట్ లో మంగళవారం జిల్లా అధికారులతో వివిధ శాఖలపై సమీక్షలను ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేశారు. జిల్లా కలెక్టర్ శ్రీ షన్మోహన్ సగిలి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు సమీక్షలకు హాజరయ్యారు. సుమారు నాలుగు గంటలపాటు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తన పరిధిలోని శాఖలపై విడివిడిగా సమీక్షించారు. **సమీక్ష అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడారు.**

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "పంచాయతీలకు నిధులు అందకపోతే పనులు చేసేందుకు అవకాశం ఉండదు. కొన్ని పంచాయతీలు కార్యాలయ నిర్వహణ కూడా భారంగా మారిన పరిస్థితులు ఉన్నాయి. నిబంధనల ప్రకారం పంచాయతీలకు ఆయా పంచాయతీల్లోని జనాభాను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు అందించాలి. అలాగే వివిధ శాఖలువారిగా వాటాలను స్థానిక పంచాయతీలకు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నిధులతోపాటు కేంద్రం నిధులు, సాధారణ నిధులు పంచాయతీలను అభివృద్ధి పథంలో నడుపుతాయి. గత వైసీపీ పాలనలో పంచాయతీలకు ఏ వైపు నుంచి నిధులు రాలేదు. ఫలితంగా గ్రామాభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయింది. కనీసం ప్రజల నుంచి ఎన్నికయిన వారికి అధికారాలను దూరం చేశారు.

**★ ఒక్క తూర్పు గోదావరి నుంచే ఇసుకపై ఏటా రూ. వెయ్యి కోట్ల ఆదాయం**

గోదావరి తీర ప్రాంతం ఎక్కువగా ఉంటే తూర్పు గోదావరి జిల్లాలో ఒక్క ఇసుక అమ్మకం ద్వారానే ఏటా రూ.వెయ్యి కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు వస్తోంది. దీనిలో పంచాయతీలకు ఇసుక సీనరేజ్ వాటా ఇవ్వాలి. అది ఎక్కడా దక్కలేదు. రాష్ట్రంలో ఏ పంచాయతీకి కూడా రావాల్సిన వాటాలు అందలేదు. దీంతో మొత్తం వ్యవస్థ నాశనం అయ్యే పరిస్థితి వచ్చింది. అధికారులను దీనిపై పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేయమని ఇప్పటికే ఆదేశించాను. పంచాయతీలకు ఏ శాఖ నుంచి ఏ తరహా వాటాలు అందాల్సి ఉంటుంది. వాటి వసూలు పక్కాగా జరగడానికి ఏం చేయాలి అన్న విషయాలపై నివేదిక ఇవ్వాలని కోరారు. మొదట పంచాయతీ వ్యవస్థ బలోపేతం చేయాలి. ఆర్థికంగానూ ముందుకు తీసుకెళ్లాలి. పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి అవసరం. అప్పుడే గ్రామాల్లో అనుకున్న పనులు జరుగుతాయి. దీని కోసం కూటమి ప్రభుత్వం దృష్టి పెడుతుంది. పంచాయతీలకు న్యాయబద్ధంగా అందాల్సిన నిధులు, వాటాలు తీసుకువచ్చేలా చూస్తాం. వైసీపీ హయాంలో గ్రామాల నుంచి సహజ సంపదలు దోచుకున్నారు తప్పితే పంచాయతీలకు రూపాయి విదల్చలేదు.

**జల్ జీవన్ మిషన్ నిధులతో అన్ని గ్రామాలకూ రక్షిత మంచి నీరు**

గత ప్రభుత్వంలో కేంద్రం నుంచి వచ్చే జల్ జీవన్ మిషన్ నిధులకు మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వలేదు. ఫలితంగా నిధులు ఆగిపోయాయి. జల్ జీవన్ మిషన్ నిధులతో ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికీ సురక్షిత మంచి నీరు అందించేందుకు అవసరం అయిన నిధులు ఉన్నాయి. నిధుల లభ్యత, మ్యాచింగ్ గ్రాంట్లకు ఎంత ఇవ్వాలి అనే విషయాలపై చర్చిస్తాం. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ రక్షిత తాగు నీరు అందించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. దీనిపై ఓ ప్రణాళికతో ముందడుగు వేస్తాం. సమీక్షలు చేస్తున్నపుడు జల్ జీవన్ మిషన్ ను ఉపయోగించుకొని రాష్ట్రంలోని ప్రతి ఇంటికి రక్షిత మంచి నీరు అందించే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనిపై మరింత దృష్టి పెడతాం.

**హోప్ ఐల్యాండ్... ఏకో టూరిజం పార్కుగా అభివృద్ధి**

కాకినాడకు తలమానికంగా ఉన్న హోప్ ఐల్యాండ్ ను ఏకో టూరిజం పార్కుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. ఇక్కడ అరుదైన జంతుజాలం ఉంది. వాటికి హాని కలగకుండా హోప్ ఐల్యాండ్ ను అభివృద్ధి చేస్తాం. పర్యాటక శాఖ సహాయంతో హోప్ ఐ ల్యాండ్ అద్భుతమైన ప్రాంతంగా తీర్చిదిద్దుతాం. అలాగే కోరింగ ఏకో పార్కును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తయారు చేస్తాం. కాకినాడ స్మార్ట్ సిటీకి సంబంధించిన నిధులు, అభివృద్ధి పనుల బాధ్యతను ఎంపీ శ్రీ ఉదయ్ శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడతారు. కాకినాడను అభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తాం. స్మార్ట్ సిటీ నిధులపై ఎప్పటికప్పుడు సమీక్ష చేసి పనులు పూర్తయ్యేలా చూస్తాం.

ప్రపంచీకరణ కారణంగా వాతావరణంలో ఎప్పటికప్పుడు మార్పులు వస్తున్నాయి. వాతావరణంలో వచ్చే విపరీతమైన మార్పుల వల్ల ఏటా సముద్ర తీరం ముందుకు వస్తోంది. ఉప్పాడలో ఏటా 20 అడుగుల మేర సముద్రం ముందుకు రావడం వాతావరణంలో కలుగుతున్న మార్పులకు సంకేతం. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పరిశ్రమల కాలుష్యంపై పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించాం. వాతావరణంలో కర్బన ఉద్గారాలను తగ్గించే విధంగా చూడాలి. పరిశ్రమలు, కాలుష్యాన్ని తగ్గించడానికి ఉన్న అవకాశాలను పరిశీలించి తగు విధమైన సూచనలు చేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు జిల్లాలలో కాలుష్యం అధికంగా ఉందని ప్రాథమిక నివేదిక వచ్చింది. పర్యావరణ శాఖపై పూర్తి స్థాయి దృష్టి సారిస్తాం. కాలుష్యం తగ్గించే పరిశ్రమలను ప్రోత్సహిస్తాం.

**మడ అడవులను నాశనం చేసి ఇళ్ల పట్టాలు ఇచ్చారు**

సముద్ర తీరాన్ని రక్షించే మడ అడవులు రక్షించుకోవడం అందరి బాధ్యత. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మడ అడవుల్ని నరికేసి అక్కడ ఇళ్ల పట్టాలు ఇచ్చారు. అలాగే హానికారకమైన మలేషియన్ బ్రీడ్ రకం కోనో కార్పస్ రకం మొక్కలను పచ్చదనం కోసం పెంచారు. వాటి తొలగింపుపై దృష్టి పెట్టి విడతలవారీగా తొలగిస్తాం. కాలుష్య నిబంధనలు లోబడి పరిశ్రమలు ఎలా పని చేయాలి? దానిలో ఎలా భాగస్వాముల్ని చేయాలనే దానిపై దృష్టి పెడతాం. సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలో, అటవీ శాఖలో చాలా ఖాళీలు ఉన్నాయి. దీనిపై దృష్టిపెడతాం. ఎవరికీ అధిక పనిభారం ఉండకూడదన్నది నా అభిమతం. అయితే నిధులు, ఉద్యోగాల భర్తీని అనుసరించి వాటిని భర్తీ చేయడానికి ప్రయత్నిస్తాం. ముఖ్యంగా సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలో పిల్లలకు భవిష్యత్తు ఇన్నోవేషన్స్ గురించి ప్రత్యేకంగా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని చెప్పాం. భావి శాస్త్ర వేత్తలను తయారు చేయాల్సిన అవసరం ఉంది. రాజమండ్రిలో ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నాం.అలాగే కోతకు గురయిన ఉప్పాడ తీర ప్రాంతం పరిశీలనకు రేపు వెళ్తాను. దీని కోసం ప్రత్యేకంగా నిపుణుల బృందం కూడా రానుంది. చెన్నై నుంచి ప్రత్యేక నిపుణులు రానున్నారు.



**ప్రభుత్వం తలచుకుంటే ఆడపిల్లల అదృశ్యాన్ని అరికట్టవచ్చు**

గత ప్రభుత్వంలో 30 వేల మంది ఆడపడుచులు అదృశ్యం అయ్యారని నేను చెప్పినా అప్పటి ప్రభుత్వం కనీసం సమీక్ష కూడా చేయలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత బీమవరానికి చెందిన ఓ తల్లిదండ్రులు తమ బిడ్డ మైనర్ అని.. ప్రేమ పేరిట తీసుకువెళ్లిపోయారని పోలీసులకు చెప్పినా పట్టించుకోలేదని నా దృష్టికి తీసుకొచ్చారు. ఆ విషయం మా దృష్టికి వచ్చిన వెంటనే విజయవాడ కమిషనర్, మాచవరం సీఐ గార్లతో మాట్లాడితే 72 గంటల్లోపే బాలిక ఎక్కడ ఉందో కనిపెట్టి తీసుకువస్తున్నారు. దీనికి పోలీసు శాఖకు అభినందనలు. ఓ తల్లి వేదనను.. గుండెతో వింటే తప్పనిసరిగా పరిష్కారం దొరుకుతుంది. ఇది గత ప్రభుత్వానికి లేదు. కనీసం ఆడబిడ్డలు అదృశ్యమయ్యారని చెబితే ఓ ప్రెస్ మీట్ కూడా పెట్టలేదు. రాష్ట్రంలో అదృశ్యం అవుతున్న ఆడబిడ్డల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి. దీనిని కేబినెట్ లో పెడతాం. ఒక ఆడబిడ్డ అదృశ్యం అయితే వెంటనే తల్లిదండ్రులు స్పందించాలి. 24 గంటలు దాటితే పట్టుకోవడం కష్టం. 48 గంటలు దాటితో ఆశలు వదులుకోవాలని పోలీసులే చెబుతున్నారు. కాబట్టి అదృశ్యం అయిన వెంటనే స్పందించేలా ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసేలా ఆలోచన చేస్తాం. రాష్ట్రంలో శాంతి భద్రతలు బలంగా ఉంటే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయి. పెట్టుబడులు వస్తే రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుంది. కేంద్రం వద్ద పలు శాఖలకు సంబంధించి అద్భుతమైన పథకాలు ఉన్నాయి. ప్రసాద్ స్కీం సహాయంతో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని అభివృద్ధి చేయొచ్చు. రాష్ట్రంలో అగ్రికల్చర్ టూరిజం అభివృద్ధి చేసేందుకు కూడా అవకాశాలు ఉన్నాయి. దీనిని కూడా మేము పరిశీలిస్తాం'' అని అన్నారు.

ఈ సమావేశంలో కాకినాడ ఎంపీ శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు శ్రీ వనమాడి వెంకటేశ్వరరావు, శ్రీ పంతం నానాజీ, శ్రీమతి వరుపుల సత్యప్రభ, శ్రీ జ్యోతుల నెహ్రూ, ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 03 జూలై 2024




# యూరప్ సేన - జర్మనీ ఆధ్వర్యంలో ఘనంగా జనసేన విజయోత్సవ వేడుకలు




శతఘ్ని న్యూస్: యూరప్, జర్మనీలో యూరప్ సేన – జర్మనీ ఆధ్వర్యంలో ఘనంగా జనసేన విజయోత్సవ వేడుకలు అంగరంగవైభవంగా నిర్వహించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో జనసేన పోటీచేసిన అన్ని స్థానాలలోను గెలిచిన సందర్భంగా జర్మనీ దేశంలో, ఎర్లాంగెన్ నగరంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన పోటీ చేసిన 21 ఎమ్మెల్యే స్థానాలలోను మరియు 2 ఎంపి స్థానాలలోను గెలిచి 100 పర్సెంట్ స్ట్రైక్ రేటుతో చరిత్ర పుటల్లో నిలిచిపోయే విజయాన్ని కైవసం చేసుకున్నందుకు జర్మనీ జనసేన నాయకులు, జనసైనికులు మరియు వీరమహిళలు సంబరాలు జరుపుకున్నారు. ఈ విజయోత్సవ వేడుకకు జర్మనీలో నలుమూలల నుండి ఎర్లాంగెన్ నగరానికి జనసేన నాయకులు ఈ వేడుకకు హాజరవడం జరిగింది. ఎర్లాంగెన్ నగరంలో జరిగిన ఈ విజయోత్సవ వేడుకను భారీ కార్ ర్యాలీతో ప్రారంభించి అనంతరం జనసేన నాయకులు, జనసైనికులు మరియు వీరమహిళల మధ్య కేకును కట్ చేసి విజయోత్సాహాన్ని అందరూ పంచుకున్నారు. కార్యక్రమంలో జనసేన పాటలు, జనసేన అధినేత స్పీచ్ లను ప్లే చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు వీడియో మెసేజ్ ద్వారా తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాడెపల్లిగూడెం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ జూమ్ కాల్ ద్వారా హాజరయ్యి తమ అమూల్యమైన సందేశాన్నివ్వడం జరిగింది. తమలో ఉత్సహాన్ని నింపిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఈ సందర్భంగా జనసేన నాయకులు, జనసైనికులు మరియు వీరమహిళలు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ నాయకత్వంలో 100% ప్రజాసేవ చేసి, జనసేన పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని జనసైనికుల్లో ఉత్తేజం నింపారు.ఇదే ఇన్స్పిరేషన్ తో మరింత కష్టపడి పనిచేస్తామని, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి మరియు జనసేన అధినేతను పిఠాపురంలో గెలిపించిన పిఠాపురం ప్రజలకు మరియొకసారి ధన్యవాదాలు తెలిపారు.











SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 03 జూలై 2024




## ఎమ్మెల్సీ అభ్యర్థిగా హరిప్రసాద్ నామినేషన్

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి రాజకీయ కార్యదర్శి శ్రీ పిడుగు హరిప్రసాద్ గారు ఎమ్మెల్సీ అభ్యర్థిగా మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్యేల కోటాలో ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానానికి కూటమి అభ్యర్థిగా నామినేషన్ వేశారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ గారు, జనసేన పార్టీ శాసనసభ్యులు శ్రీమతి లోకం మాధవి, శ్రీ మండలి బుద్ధప్రసాద్, శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్, శ్రీ బొమ్మిడి నాయకర్, శ్రీ పత్సమట్ల ధర్మరాజు, శ్రీ గిడ్డి సత్యనారాయణ, శ్రీ వర ప్రసాద్ తదితరులు వెంటరాగా రిటర్నింగ్ అధికారి ఎమ్. విజయరాజుకి నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం శాసనసభ ఆవరణలో మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా శ్రీ పి. హరిప్రసాద్ గారు మాట్లాడుతూ “పాత్రికేయుడిగా ప్రయాణం మొదలుపెట్టి ఇక్కడ వరకు రావడం చాలా ఆనందంగా ఉంది. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన ఉంది. ఇప్పటి వరకు పాత్రికేయుడిగా ఆ సమస్యల పరిష్కారానికి పరోక్షంగా కృషి చేశాను. ఇప్పుడు ప్రత్యక్షంగా ప్రజలకు సేవ చేయడానికి అవకాశం లభించింది. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి, వారికి మేలు చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాను.

★ శ్రీ పవన్ కళ్యాణ్ గారికి రుణపడి ఉంటాను

ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి రుణపడి ఉంటాను. శ్రీ పవన్ కళ్యాణ్ గారి ప్రపోజల్ ను అంగీకరించి, నాకు ఈ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు. అసభ్యతకు తావు లేకుండా సంస్కారవంతమైన చర్చ జరిగేలా కౌన్సిల్ లో నా వంతు కృషి చేస్తాన”ని అన్నారు.



## ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ తో జనసేన పార్టీ పార్లమెంట్ సభ్యులు సమావేశం

★ రాష్ట్ర అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టులకు సహకరించాలని వినతి

శతఘ్ని న్యూస్: భారతదేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారిని జనసేన పార్టీ ఎంపీలు శ్రీ వల్లభనేని బాలశౌరి, శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్లోని ప్రధాని కార్యాలయంలో సోమవారం సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వ సహాయసహకారాలు ఆంధ్రప్రదేశ్ కు ఉండాలని, రాష్ట్ర అభివృద్ధిని ముందుండి నడిపించాలని కోరారు. పోలవరం ప్రాజెక్టుతోపాటు, రాష్ట్ర విభజన అంశాలు, కేంద్ర నుంచి రావాల్సిన గ్రాంట్లు అంశాలను శ్రీ నరేంద్ర మోదీ గారి దృష్టికి తీసుకువెళ్లారు. కాకినాడ పార్లమెంట్ పరిధిలో టూరిజం అభివృద్ధికీ, జాతీయ విద్యాసంస్థ నెలకొల్పడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



## చంద్రబాబు మరియు పవన్ కళ్యాణ్ ల ఫోటోలకు పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే బోనెల

శతఘ్ని న్యూస్: పార్వతీపురం, నర్సిపురం గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగ చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ ఫోటోలకి ఉమ్మడి ఎమ్మెల్యే బోనుల విజయ్ చంద్ర పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మండల అధ్యక్షురాలు ఆగూరు మణి మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నర్సిపురం గ్రామం జనసేన పార్టీ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

## నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం

శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గంలో దివ్యాంగులకు పెన్షన్ 3000 నుంచి 6000కు పెంచిన సందర్భంగా దివ్యాంగులు ఆనందం వ్యక్తం చేస్తూ నరసాపురం పట్టణం అంబేద్కర్ సెంటర్లో నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మరియు నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, పొత్తూరి రామరాజు చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన–టిడిపి–బిజెపి నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## అసంపూర్తిగా బ్రిడ్జిల నిర్మాణం

శతఘ్ని న్యూస్: తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట నియోజకవర్గం, ములకలపల్లి మండలం, కమలాపురం గ్రామంలో అసంపూర్తిగా బ్రిడ్జిని నిర్మించడం జరిగింది. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఈ విషయంపై స్పందిస్తూ రానున్నది వర్షాకాలం కావున కమలాపురంలో మూడు బ్రిడ్జిలు గత ప్రభుత్వంలో శాంక్షన్ అవ్వగా వాటిలో రెండు బ్రిడ్జిలను అరకొరగా నిర్మించడం జరిగింది. మరియు పెద్దయ్య చెరువు దగ్గర ఉన్నటువంటి బ్రిడ్జిని అసంపూర్తిగా నిర్మించారు. కావున పెద్దయ్య చెరువు అలుగు పడినచో నిరంతరం వరద వస్తుందని, దాని వలన కమలాపురం గ్రామ ప్రజలు వాహన దారులు రైతులకు ఇబ్బంది కలుగుతుంది. కావున ఇది కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంగా భావించవలసి వస్తుంది కావున స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయం దృష్టి సారించి త్వరగా బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలి అని ములకలపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు తాటికొండ ప్రవీణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గరికె రాంబాబు, మండల ఉపాధ్యక్షులు పొడిచేటి చెన్నారావు, ప్రధాన కార్యదర్శి గొల్ల వీరభద్రం, కార్యకర్తలు సున్నం నాగబాబు, చెన్నారావు ఇతరులు పాల్గొన్నారు.



## మార్కెటింగ్ శాఖ చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్





శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం, నాగిడిపాలెం బ్రిడ్జి దగ్గర ఉన్న దారితిప్ప వ్యవసాయ మార్కెటింగ్ శాఖ చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీలు చేసి, పూర్తి వివరాలు అడిగి తెలుసుకుని, వాటి రికార్డులను పరిశీలించిన నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 03 జూలై 2024




## టీటీడీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విజిలెన్స్ కు ఫిర్యాదు



శతఘ్ని న్యూస్: తిరుపతి, శ్రీవారి ట్రస్ట్ నిధులు ఎక్కడికి మళ్లించారని, భక్తులు ఎంత డిపాజిట్ చేశారని, అమొత్తం ఏ సంస్థకు, ఆలయాల నిర్మాణానికి ఇచ్చారని, వాటిపై శ్రీవారి భక్తులకు అనుమానాలు వున్నాయని, తక్షణమే ధర్యాప్తు చేపట్టి నిజా నిజాలు ప్రజలకు తెలియజేయాలని మంగళవారం తిరుపతి స్టేట్ విజిలెన్స్ కార్యాలయం నందు కిరణ్ రాయల్ జనసేన నేతలతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీవాణి ట్రస్ట్ నిధులలో అవకతవకలు జరిగాయని గతంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు ఈ విషయంపై మాట్లాడారని, అవన్నీ కూడా వాస్తవమేనని, గత వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత 5 ఏళ్లలో తిరుమలలో శ్రీవాణి ట్రస్ట్, దర్శనాల పేరుతో పెద్ద ఎత్తున అక్రమాలు చేశారని, వాటిమీద పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపాలని విజిలెన్స్ అధికారులను కోరామన్నారు. అలాగే గత ప్రభుత్వంలో మంత్రులకు ఇచ్చిన సేవా టికెట్లు, విఐపి బ్రేక్ దర్శన టికెట్లు అన్నింటిపై కూడా విచారించి, దర్యాప్తు చేయాలన్నారు. గత 5 సంవత్సరాలలో 2019 జూన్ నుంచి 2024 మే వరకు ఇచ్చిన టికెట్లలో దాదాపు కొన్నివేల టికెట్ల మీద అక్రమంగా వ్యాపారాలు జరిగాయన్నారు. దర్శనాల పేరుతో లాబీయింగ్ చేసుకొని దోచుకున్నారని కిరణ్ రాయల్ స్పష్టం చేశారు. వీటన్నిటిపై విచారణ చేసి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు సుభాషిని, హేమ కుమార్, చందన, ప్రసాద్, దుర్గ, వినోద్, కిషోర్, మనోజ్, షరీఫ్, రాజేంద్ర, ఆది, భాను, లోకేష్, ప్రసాద్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సన్మానం



శతఘ్ని న్యూస్: ఇచ్ఛాపురంలో, శ్రీ కాళీమాత సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ కాళీమాత సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సూరు గంగరాజు & బ్రదర్స్ తమ అమ్మ స్వర్గీయ శ్రీమతి సూరు లేఖమ్మ 5వ వర్ధంతి సందర్భంగా కేశుపురం గ్రామ పంచాయతీలో ఉన్న కేశుపురం, సన్యాసిపుట్టుగ, నీలావుపుట్టుగ గ్రామాల్లో 2024 సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన గ్రామానికి మొదటి ముగ్గురు చొప్పున మొత్తం 10 మంది విద్యార్థులకు సన్మానం చేయటం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులకు శాలువాతో సత్కరించి, విద్యార్థులకు మెమోంటోతో పాటుగా 1000 రూపాయలు చొప్పున నగదు బహుమానంగా ఇచ్చి సత్కరించారు. అలాగే విద్యార్థులకు ఉన్నత చదువులకు అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, పురుషోత్తం, కామేశ్వరరావు, నరేంద్ర, భీమరాజు, చిరంజీవి, కామరాజు, లోకనాధం, కుర్మారావు, హేమసుందర్, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ పెద్దలు పాల్గొన్నారు.

## బిలీవర్స్ ఫౌండేషన్ సేవా సంస్థ 7వ వార్షికోత్సవ వేడుకలు





శతఘ్ని న్యూస్: రాజోలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మల్కిపురం మండలం చింతలమోరి గ్రామం వద్దపాలెంలో బిలీవర్స్ ఫౌండేషన్ సేవా సంస్థ యొక్క 7 వ వార్షికోత్సవ వేడుకలు బిలీవర్స్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ చింతలమోరి జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఓగూరి మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బిలీవర్స్ ఫౌండేషన్ సేవా సంస్థ ద్వారా ప్రతినెల జరిగే సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతినెల 50 మంది వృద్ధులకు 200 రూపాయలు చొప్పున అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో చింతలమోరి ప్రెసిడెంట్ రాజోలు నియోజకవర్గ జనసేన నాయకులు డాక్టర్ రమేష్ బాబు, ఓగూరి మనోహర్, రాపాక మహేష్, గణాల నరసింహ, రాపాక శేఖర్, రాలి శ్రీను, చర్చి ప్రెసిడెంట్ ఓగురి కేశవరావు, గ్రూప్ ప్రెసిడెంట్ జిల్లెల ప్రభాకరరావు, యూత్ ప్రెసిడెంట్ రాపాక సుబ్రమణ్యం, బిలీవర్స్ ఫౌండేషన్ కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## కుమారదేవం సచివాలయంలో చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ ఫోటోల ఏర్పాటు




శతఘ్ని న్యూస్: కొవ్వూరు నియోజకవర్గం, కుమారదేవం గ్రామ సచివాలయంలో జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు ఇజ్జవరపు చంద్ర ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ ఫోటోలు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వట్టికూటి వెంకటేశ్వర రావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆసుపత్రి వద్దకే వెళ్లి పెన్షన్ అందించిన జనసేన నేతలు

శతఘ్ని న్యూస్: తిరుపతి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తిరుపతి నగరంలో వృద్ధాప్య పింఛన్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఆటోనగర్ ప్రాంతంలో అనారోగ్యానికి గురై స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పొన్నాల కృష్ణన్ వద్దకే వెళ్లి పెన్షన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు రాజారెడ్డి, నగర ఉపాధ్యక్షులు బాబ్జి మరియు జనసేన నాయకులు రమేష్, పురుషోత్తం, సాయి, సుజిత్, నవీన్, దివాకర్ తదితరులు పాల్గొనడం జరిగింది. సచివాలయ అడ్మిన్ గీతకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## పేద ప్రజల సంక్షేమం కోసం చంద్రన్న ఇస్తున్న తొలి కానుక



శతఘ్ని న్యూస్: గుంటూరు 12వ వార్డు, పేద ప్రజల సంక్షేమం కోసం చంద్రన్న ఇస్తున్న తొలి కానుక సామాజిక పింఛన్లను ప్రజలకు రెండవ రోజు కూడా 12వ వార్డులో చంద్రన్న తొలి కానుక 7000/- పింఛన్లను ఎంతో నిబద్ధతతో పేద ప్రజలకు సచివాలయ అధికారులతో కలిసి అందజేసారు. సామాజిక పింఛన్లు అందుకున్న ప్రజలు చిరునవ్వుతో హర్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో 12 డివిజన్ టిడిపి అధ్యక్షుడు షేక్ అబ్దుల్ సలీమ్ 12 వార్డు జనసేన అధ్యక్షుడు కొణిదె దుర్గాప్రసాద్, క్లస్టర్ షేక్ హఫీస్ సీనియర్ నాయకులు అన్వర్ మరియు ఎన్.డి.ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 03 జూలై 2024



## హెల్త్ అసిస్టెంట్ల నియామకాలు హర్షణీయం

శతఘ్ని న్యూస్: పాడేరు, గతంలో ఆశ్రమ పాఠశాలల్లో పనిచేసి సుమారు 15 సంవత్సరాలు అనుభవమున్న అభ్యర్ధులను వైసీపీ ప్రభుత్వం తొలగించింది. సుమారు రాష్ట్ర వ్యాప్తంగా 1200 మంది ఉద్యోగాలను కోల్పోయారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్ళీ హెల్త్ అసిస్టెంట్లను నియామకాల గురించి ఆలోచన చేయడం హర్షించదగ్గ విషయమని అలాగే ఆశ్రమ పాఠశాలల్లో గిరిజన విద్యార్థులు గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఎందరో మృత్యువాతపడ్డారని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం హెల్త్ అసిస్టెంట్ల నియామకాలకు ముందుగా గత ప్రభుత్వం తొలగించిన అభ్యర్ధులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వానికి మా వినతి తెలియజేయాలని జనసేనపార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇన్చార్జ్ డా.గంగులయ్యకు తమ సమస్యను తెలియజేసారు. అందుకు తప్పకుండా ఈ సమస్య ప్రభుత్వ పెద్దలు దృష్టికి తీసుకెళ్తామని గంగులయ్య అన్నారు.

## 7వ డివిజన్లో వార్డు సచివాలయాన్ని సందర్శించిన దోమకొండ అశోక్





శతఘ్ని న్యూస్: విజయవాడ, తూర్పు నియోజకవర్గం 7వ డివిజన్ లోని వార్డ్ సచివాలయాలను సందర్శించిన జనసేన పార్టీ 7వ డివిజన్ అధ్యక్షులు దోమకొండ అశోక్ ఈ సందర్భంగా పింఛన్ పంపిణీ వివరాలను అడిగి తెలుసుకొని, సచివాలయం సెక్రటరీలు, పింఛన్ పంపిణీ విజయవంతంగా పూర్తి చేసినందుకు వారిని జనసేన పార్టీ తరపున అభినందించడం జరిగింది. సచివాలయంలో వారి అవసరాలను, ఇబ్బందులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అర్హులైన ప్రజలందరికీ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు చేరే విధంగా పనిచేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడేపల్లి సాయిమోహన్, బండి ప్రదీప్, మాచవరపు మధుబాబు, యలమంచిలి నరేష్, నందేపు రవి, దోమకొండ సునీల్ పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమావేశంలో పాల్గొన్న కూటమి నాయకులు





శతఘ్ని న్యూస్: పాయకరావుపేట, గొడిచెర్ల పి.హెచ్.సి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆశా వర్కర్ల సమావేశంలో కూటమి నాయకులు టీడీపి మండల వైస్ ఎంపిపి వైబోయిన రమణ జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు నల్లల రత్నాజి పాల్గొన్నారు. సమావేశం అనంతరం డెంగ్యూ మరియు వైరల్ ఫీవర్ లు దరిచేరకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటమి నాయకులు వైబోయిన రమణ, గర్లంక దివాణం, నల్లల కోటి, నల్లల సాయి, ఒడిసెల ప్రసాద్, గాంధి, శివ, పేకేటి సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస్ కు గాదె అభినందనలు





శతఘ్ని న్యూస్: గురజాల నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస్ ని జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి వారు నిర్వహించిన నియోజకవర్గ రివ్యూ మీటింగులో పాల్గొని వారికి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రచార కమిటీ కో-ఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా కార్యదర్శిలు అంబటి మల్లీ, చట్టాల త్రినాథ్. సతీష్ బాబు, యడ్ల వెంకటేశ్వరరావు మరియు గురజాల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## వీరఘట్టం మండలంలో వందశాతం పింఛన్ల పంపిణీ



శతఘ్ని న్యూస్: పాలకొండ, వీరఘట్టం మండలం పరిధిలో రికార్డు స్థాయిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతమైంది. మండలంలో రెండవ రోజు తెల్లవారుజాము నుంచి మొదలైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమం మొదటి రోజు 95 శాతం పంపిణీ చేశారు. రెండవ రోజు మిగిలిన 5 శాతం పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొనే విధంగా విజయవంతం అయ్యేలా నాలుగు రోజులు ముందు నుంచే జనసేన పార్టీ క్రియాశీలక వాలంటీర్ మత్స పుండరీకం దిశా నిర్దేశం జనసైనికులకు చేశారు. అన్ని వ్యవస్థలను సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలకంగా మారారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలరోజులు కాకుండానే. జూలై 1న 7వేల రూపాయలు పెన్షన్లను పంపిణీ చేయడం గొప్ప విషయం వీరఘట్టం మండలం వివిధ గ్రామంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బి.పి.నాయుడు, సంయుక్త కార్యదర్శి జనసేన జాని, మత్స పుండరీకం, రౌతు గోవింద, నందివాడ పండు, ఉదయాన చరణ్, దత్తి గోపాలకృష్ణ, మాచర్ల చందు, విస్తృతంగా పర్యటించి వృద్ధులు వికలాంగులు వితంతువులకు పెన్షన్లను అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమ పథకాలు దిగ్విజయంగా ప్రజలకు చేరువవుతాయని చెప్పడానికి ఈ పెన్షన్ల పండగ కార్యక్రమమే నిదర్శనమని మత్స పుండరీకం పేర్కొన్నారు. ఇది అధికారులు, సచివాలయ ఉద్యోగులు సమన్వయంతో సాధించిన విజయమని జిల్లా కార్యదర్శి బి.పి. నాయుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దండేల సతీష్, గోడబ మహేష్, బాలు, విజయ్, నవీన్, ముద్ద సంతోష్, రాంబాబు, దత్తి సంతోష్, సరిపల్లి అచ్చుత రావు తదితరులు పాల్గొన్నారు.

## బుడిమేపల్లి గ్రామంలో పెన్షన్ల పంపిణీ





శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం, బ్రహ్మసముద్రం మండలం, బుడిమేపల్లి గ్రామంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మరియు పెన్షన్ ఇంటింటికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్ సుభాన్, ఎంపిటిసి నాగరాజు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 03 జూలై 2024


## మంత్రి నాదెండ్లకు శుభాకాంక్షలు తెలిపిన భువనగిరిపల్లి మాజీ సర్పంచ్



శతఘ్ని న్యూస్: రాజంపేట నియోజకవర్గం, ఊటుకూరు గ్రామ పంచాయతీ, భువనగిరిపల్లి మాజీ సర్పంచ్ ఎం.ఎల్ నారాయణ జనసేన పార్టీ పిఏసి చైర్మన్ మరియు పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి మంత్రిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం జనసేన–టీడీపీ–బీజేపీ కూటమి తరుపున ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేస్తున్న పి.హరిప్రసాద్ ని మరియు సి.రామచంద్రయ్యని విజయవాడలో కలిసి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గం ఊటుకూరు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ లక్ష్మి నరసయ్య, భువనగిరిపల్లి జనసేన నాయకులు లక్ష్మి నారాయణ, ఏనుగుల మళ్ళి ఇతరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల భాస్కరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గాదె



శతఘ్ని న్యూస్: ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు జన్మదిన సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రచార కమిటీ కో–ఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా సంయుక్త కార్యదర్శి చట్టాల త్రినాథ్, ముమ్మలనేను సతీష్ బాబు, యడ్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై వినతి



శతఘ్ని న్యూస్: పుంగనూరు, నెక్కుంది పంచాయితీ ఇటికనెల్లూరు గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉంది అలానే మురికి కాలువలు సమస్య, అంగన్వాడీలో పారిశుద్ధ్య పనులు చిన్న పిల్లలు ఉన్న దగ్గర విపరీతమైన ఈగలు, చర్మవ్యాధి గల కుక్కలు తిరుగుతున్నాయి, గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో ఇంకా రెండు నెలల్లో ఎక్స్పైరీ ఐపోయే మందులు, గ్రామంలో బోర్లు ఉన్నా కలుషిత నీరు వస్తున్నాయి, మోటార్లు కాలిపోతున్నాయి. అక్కడ ఒక ట్రాన్స్ఫార్మర్ ఉంటే ఈ సమస్య రాదు. ఈ సమస్యల పట్ల వినతిపత్రాన్ని నెక్కుంది పంచాయితీ సెక్రటరీకి ఇస్తూ సమస్యలను తొందరగా పరిష్కరించాలని నియోజకవర్గ ఇంచార్జీ చిన్నా రాయల్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాముల హరి, మండల నాయకులు రవి కుమార్, తిరుమలేశా, వినోద్, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వృద్ధులకు మరియు వికలాంగులకు పెన్షన్ పంపిణీ



శతఘ్ని న్యూస్: గుంతకల్ నియోజకవర్గంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో అసెంబ్లీ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు మంగళవారం ఇంటింటికి వెళ్లి వృద్ధులకు మరియు వికలాంగులకు పెన్షన్ ఇవ్వడం జరిగింది. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నెలకు 4000 కు పెరిగిన పెన్షన్ ఏప్రిల్ నుండి బకాయిలతో పాటుగా లబ్ధిదారులకు మొత్తంగా 7000 రూపాయలు పెన్షన్ అందించిన గుంతకల్ మున్సిపాలిటీ 13వ వార్డ్ సచివాలయంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ అందజేసిన సచివాలయం సిబ్బంది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు బండి శేఖర్, వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి కేసి అనురాధ, ఆమ్లెట్ మస్తాన్, వీరాంజనేయులు, జిల్లా కార్యనిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ ఎస్ కృష్ణ, రాయల్ నరేంద్ర, రాయల్ అఖిల్, శ్రీమతి నవనీత, గిడ్డయ్య, గోవిందరాజులు, ఎర్రి స్వామి, బద్రి, మొదలగు వార్డు ప్రజలు పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ సీఈఓ కన్నమనాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన గునుకుల కిషోర్



శతఘ్ని న్యూస్: నెల్లూరు, జిల్లా పరిషత్ సీఈఓ కన్నమనాయుడుని మర్యాదపూర్వకంగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కలిశారు. అనంతరం జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించినట్లుగా ఆఫీసులో ఉంచవలసిందిగా తెలిపారు. ఈ సందర్భంగా కన్నమనాయుడు మాట్లాడుతూ పంచాయతీ రాజ్ అనేది అత్యంత కీలకమైన వ్యవస్థ దాదాపుగా రాష్ట్ర పరిపాలనలో 70% పంచాయతీ రాజ్ లోనే ఉంటుంది. మనిషి పుట్టుక నుంచి జీవనం సాగించి అంతిమయాత్ర వరకు అన్ని రకాలుగా పంచాయతీరాజ్ వ్యవస్థ పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. పౌరుల స్థితిగతులను మెరుపరిచేందుకు ఈ శాఖ ఎంతగానో ఉపయోగపడుతుంది. చాలామంది మంత్రుల కాకుండా చాలా మంది మంత్రులు వచ్చిన శాఖ గురించి తెలుసుకునే లోపల వారి పదవీకాలం అయిపోతుంది.అలా కాకుండా పవన్ కళ్యాణ్ గారు తను స్వీకరించిన మంత్రిత్వ శాఖ గురించి ఒక పసిపిల్లాడిలా క్షుణ్ణంగా అధ్యయనం చేస్తూ అవగాహన తెచ్చుకుంటున్నారు. ఈ వ్యవస్థలో ఏదైనా మార్పు చేస్తే ఒకరకంగా మేలు జరిగినప్పటికీ మరొకచోట ఏదో లోపం జరగవచ్చు అటువంటి జరగకుండా ఉండేందుకు సరైన అవగాహన తెచ్చుకుంటున్నారు. జడ్పీకి సంబంధించిన అన్ని భవనాలలో పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని ప్రభుత్వం సూచించిన సైజుల్లో ఏర్పాట్లు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి పల్లెలు పట్టుకొమ్మలు పల్లెలు అభివృద్ధి పరిస్తే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయనే దీర్ఘకాలిక ఆలోచనతో పవన్ కళ్యాణ్ ఈ శాఖను ఎంచుకున్నట్లుగా భావిస్తున్నారు. గ్రామాల అభివృద్ధికి జనసైనికులు అందరూ కూడా నిస్వార్థంగా సహకరిస్తారని యువతకు మంచి సందేశం ఇచ్చిన సీఈఓని అభినందించారు. జనసేన పార్టీకి ఎక్కువ మద్దతు యువతకి ఉంది. యువత అనుకుంటే సమాజంలో అభివృద్ధి సాధించవచ్చునని అల్లరి చిల్లరి చేష్టలు మాని సమాజ అభివృద్ధికి పాటుపడాలని సూచించిన సిఈఓకి ధన్యవాదములు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తో జిల్లా కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, మౌనిష్, శరవణ, ఇశాక్, శీను, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంఎల్ఏ అమర్నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు



శతఘ్ని న్యూస్: పలమనేరు ఎంఎల్ఏ అమర్నాథ్ రెడ్డి జన్మదినం సందర్భంగా పెద్ద పంజాని మండల కేంద్రంలో జనసేన మైనార్టీ అధ్యక్షులు అజీమ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ మరియు పార్టీ కార్యాలయం ఓపెన్ చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి పసుపులేటి దిలీప్, జనసేన మండల అధ్యక్షులు రంపాల శివ, టిడిపి మండల అధ్యక్షులు ఆనంద్ మరియు జన సేన నాయకులు రమేష్, అశ్లం, అయాజ్, నజీం, నవాజ్, జావేద్, భారత్, నగేష్, లోకనాథ్, నరేష్, సబరిష్, సోము, సుబ్రమని, అర్షద్, బాలా, శివ తదితరులు పాల్గొన్నారు.


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 03 జూలై 2024







## ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన శ్రీమతి బత్తుల

శతఘ్ని న్యూస్: రాజానగరం, కోరుకొండ మండలంలోని శ్రీరంగపట్నం గ్రామం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను జనసేన పార్టీ వీరమహిళ సాధికార కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు ఏ విధంగా విద్యాబుద్ధులు చెబుతున్నారు? విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, ఇతర సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయో పరిశీలించారు. తరగతి గదులు, మరమ్మతులకు సంబంధించిన అంశాలపై పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులతో మాట్లాడారు. పేద మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను రాజీ పడకుండా అందించాలని బత్తుల వెంకటలక్ష్మి సూచించారు. విద్యార్థులు ఉన్నత వ్యక్తిత్వంతో భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులపై ఉంటుందన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు.

## వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం: శ్రీమతి బత్తుల



శతఘ్ని న్యూస్: రాజానగరం, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు శ్రీరంగపట్నం చెరువుకు భారీగా నీరు చేరటం వలన చెరువుకు గండి పడటం జరిగింది. పంట పొలాల్లోకి, ఇళ్ళలోకి భారీగా వరద నీరు చేరడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న వెంటనే హుటాహుటిన బయలుదేరి ముంపు ప్రాంతాన్ని పర్యటించి బాధితులను పలకరించి వారికి ధైర్యం చెప్పిన జనసేన పార్టీ వీరమహిళ సాధికార కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి. అనంతరం బత్తుల వెంకటలక్ష్మి శ్రీరంగపట్నం గ్రామ సర్పంచ్, అగ్రికల్చర్ ఆఫీసర్ లతో మాట్లాడి తక్షణమే ఇసుక బస్తాలతో గండి పూడ్చే పనులను ప్రారంభించి పూర్తి చేయడం జరిగింది.





## కలెక్టర్ శ్రీమతి వెట్రి సెల్వికి శుభాకాంక్షలు తెలిపిన రెడ్డి అప్పల నాయుడు



శతఘ్ని న్యూస్: ఏలూరు జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి కె.వెట్రి సెల్విని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉభయ గోదావరి జిల్లాల అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు జనసేన నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా మీడియాతో రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ఏలూరు జిల్లాకి నూతనంగా వచ్చిన కలెక్టర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అందరీ తరఫున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని, వారు కూడా యాక్టివ్ గానే స్పందించి, వచ్చేది వర్షాకాలం కాబట్టి డయారియా లాంటి వ్యాధులన్నీ కూడా వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది కాబట్టి వారిని కలిసి విన్నవించడం జరిగిందని, దీనికి వారు కూడా స్పందించి మీకు ఏదైనా సమస్యలుంటే మాతో చెప్పవచ్చని సానుకూలంగా స్పందించారు.. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అనేది రెండు జిల్లాలుగా ఉన్నా సరే ప్రశాంతమైన వాతావరణం ఉన్న జిల్లా ఇది.. మంచి ఆఫీసర్లు కూడా రావడానికి మంచి పరిణామంగా భావిస్తున్నామని,మంచి నైపుణ్యం కలిగిన కలెక్టర్ గారు యాక్టివ్ గా ప్రజా సమస్యలు తెలుసుకొని పనిచేయడం చాలా శుభకరమని అదేవిధంగా పంచాయతీరాజ్ మంత్రిగా, డిప్యూటీ సీఎంగా మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఉండడం చాలా శుభకరం.. ఎందుకంటే రూరల్ పరిధిలో వాటర్ ప్రాబ్లం, రోడ్డు ప్రాబ్లం గాని, డ్రైనేజీ సమస్యలు గానీ వ్యాధులు ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉంది కాబట్టి అనేక సమస్యల మీద పరిష్కారం కోసం కృషి చేసేలా మా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు పదేపదే చెప్తున్నారు.. ఆయన అనేక డిపార్ట్మెంట్లో సమీక్ష సమావేశాలు జరుపుతున్నారు.. ఈ పక్షంలో వారికి శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తులో అనేక సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, కార్యదర్శి కందుకూరి ఈశ్వరరావు, ప్రోగ్రాం కమిటీ ఇంచార్జ్ లు రెడ్డి గౌరీ శంకర్, వీరంకి పండు, మీడియా ఇంచార్జ్ జనసేన రవి తదితరులు పాల్గొన్నారు.

## ఐజీ జీవీజీ అశోక్‌కుమార్‌ను కలిసిన బోడపాటి శివదత్



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఘనంగా జనసేన జానీ పుట్టినరోజు వేడుకలు



శతఘ్ని న్యూస్: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి జనసేన జానీ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గ జనసేన నాయుకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## విద్యుత్ కొరత తీర్చాలని వినతి



శతఘ్ని న్యూస్: తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం, వరదయ్యపాలెం మండలం బత్తలవల్లం పంచాయతీ చెదులపాకం అనే గ్రామంలో విద్యుత్ కొరత తెలుసుకున్న జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిరంజీవి యాదవ్ వరదయ్యపాలెం మండలం ఏఈని కలిసి చెదులుపాకంలో విద్యుత్ కొరతకు సంబంధించి మాట్లాడి కొత్త ట్రాన్స్ఫార్మర్ కోసం ఏఈకి అర్జీ రాసి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ మీ గ్రామానికి నేను మీకు త్వరలోనే కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తాను అన్ని హామీ ఇస్తున్న అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తడ పృథ్వి, కార్యకర్తలు తడ అనిల్ కుమార్ పచ్చయ్య పవన్ కళ్యాణ్ పాల్గొనడం జరిగింది.